విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 03, మార్చి - 2024 4 పేజీలు

అంతు చిక్కని మహీధరుడి పయనం.?



విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీదర్ రెడ్డి పయనంపై కందుకూరు ప్రజల్లో ఉత్కంఠ రోజురోజుకీ పెరిగి పోతుంది. వైసిపి అధిష్టానం కందుకూరు కి మానుగుంట మహేందర్ రెడ్డి కాదని బీసి సామాజిక వర్గానికి చెందిన బుర్ర మధుసూదన రావును నియమించడం పట్ల పూర్తి స్థాయిలో వ్యతిరేకతలో మానుగుంట మహేందర్ రెడ్డి ఉన్నట్లు అందరికీ తెలిసిన విషయమే. అయితే మహీధర్ రెడ్డిని తనతోపాటు టిడిపిలోకి చేరాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గత రెండు రోజుల క్రితం నేరుగా మహిధర రెడ్డి ఇంటికి వెళ్లి కలవడంతో మహేందర్ రెడ్డి టిడిపి పార్టీలో చేరటం ఖాయమని కందుకూరు ప్రజల్లో గుసగుసలు భారీ స్థాయిలో వినిపించాయి. అయితే నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా విజయసాయి రెడ్డిని వైసీపీ అధిష్టానం నియమించడంతో విజయసాయిరెడ్డి మహీధర్ రెడ్డి అలకతీర్చేందుకు శనివారం మహీధర రెడ్డి స్వగ్రాహానికి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావులతో కలిసి వెళ్ళి అలక తీర్చే ప్రయత్నం చేశారు. అయితే దాదాపు గంటకు పైనే చర్చలు జరిపిన అనంతరం విలేకరులతో కూడా చెప్పకుండా మాట దాటేసే ప్రయత్నం చేస్తూ విజయసాయిరెడ్డి వెళ్లిపోవడం జరిగింది. విలకరులు మానుగుంట మహీధర్ రెడ్డిని అడుగగా విజయసాయి రెడ్డి నాకు అత్యంత సన్నిహితుడని అందుచేత నన్ను కలవడం జరిగింది తప్ప రాజకీయాలు ఏమి మాట్లాడటలేదని చెప్పడంతో మహీదర్ రెడ్డి వర్గీయులు సైతం అర్థం కాని పరిస్థితుల్లో ఉండిపోయారు. మహీదర రెడ్డి పయనం ఎటువైపు అనే ప్రశ్నకు సమాధానం

2

ఎన్నికల ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

కలెక్టర్ ఎం .హరి నారాయణన్ ఆదేశం

విశాలాంధ్ర-ఉదయగిరి : త్వరలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని కలెక్టర్ ఎం .హరి నారాయణన్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం ఉదయగిరి నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఈవీఎంలను భద్రపరచడం ,ఈవీఎంల ర్యాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల కోసం బీసీ బాలికల వసతి గృహంలోని గదులను కలెక్టర్ పరిశీలించారు. తొలుత తాసిల్దార్ కార్యాలయంలో ఉదయగిరి నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయం కోసం ఏర్పాటు చేసిన గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల ముందస్తు ఏర్పాట్లలో భాగంగా భారత ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. ఈ వి ఎం ల భద్రత, స్ట్రాంగ్ రూముల ఏర్పాటు, సిబ్బంది శిక్షణ, నామినేషన్ల స్వీకరణకు ఆర్వో కార్యాలయం

2

జిల్లాలో వైసిపి ఖాళీ.. టీడీపీ విజయం ఖాయం

టీడీపీలోకి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు..పలువురు వైసీపీ నేతలు

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అజాత శత్రువు

కండువా కప్పి ఆహ్వానించిన నారా చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాకతో నెల్లూరుజిల్లాలో వైసిపి మొత్తం ఖాళీ కాబోతుందని, ఇప్పటికే 90 శాతం ఖాళీ అయిందని, ఎన్నికల నోటిఫికేషన్ రాగానే మిగిలిన 10 శాతం కూడా ఖాళీ అవుతుందని తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరులోని విపిఆర్ కన్వెన్షన్ హాల్లో శనివారం జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు సమక్షంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో పాటూ ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఇతర నియో జకవర్గాలకు చెందిన వందలాది మంది టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లా డుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి వ్యక్తులు రాజకీయాలకు గౌరవం తెచ్చే వారని, అందుకే తానే నెల్లూరుకు వచ్చి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించానని చెప్పారు. వేమిరెడ్డి రాకతో వైసీపి ఖాళీ కావడం ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో సింహపురి రాజ కీయం ప్రత్యేకమని, ఇక్కడి నేతలు ఆత్మగౌరవంతో ఉంటారని వెల్లడించారు. అందుకే జిల్లాకు చెందిన శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు జగన్ వేధింపులు భరించలేక వైసీపిని వీడారని అన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్ ను ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి పెడుతున్న అరాచకాలకు ఆ పార్టీకి చెందిన ఆరు మంది ఎంపీలు 15 మంది ఎమ్మెల్యేలు మరి కొంతమంది ఎమ్మెల్సీలు పార్టీని వీడి రాష్ట్రాన్ని కాపాడమని అందుకు తెలుగు దేశం పార్టీని సరైనదని వారు నా దగ్గరికి వచ్చారని చంద్రబాబు చెప్పారు ఈరోజు నెల్లూరు జిల్లాలో అభ్యర్థుల విషయంలో ఇప్పటికే కందుకూరులో ముగ్గురిని మార్చారు అంటే అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి వైసీపీకి ఏర్పడింద న్నారు. ఇందుకు కారణం కేవలం జగన్మోహన్ రెడ్డి అవలంబిస్తున్న సైకో విధానాలే అని చంద్రబాబు అన్నారు. ఏవన్ ముద్దాయిగా ఉన్న విజయ సాయి రెడ్డిని

2

చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు- వైద్యాధికారి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లా వ్యాప్తంగా 0 నుంచి ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య పిలుపునిచ్చారు.శనివారంనగరంలోని గాంధీబొమ్మ నుంచి విఆర్‌సి కూడలి వరకు నర్సింగ్ విద్యార్థులతో పల్స్ పోలియోఅవగాహనర్యాలీనినిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం అండ్ హెచ్‌ఓ పెంచలయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈనెల 3న ఆదివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు వరకు వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా ఏర్పాటు చేసిన పోలియో బూత్ లలో పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 3 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు అని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. గత 14 ఏళ్లుగా దేశంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈసారి కూడా ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఇటీవల పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల్లో ఆరు పోలియో కేసులు నమోదయ్యాయని, ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండి తమ చిన్నారులకు పోలియో చుక్కలను వేయించడం తమ బాధ్యతగా గుర్తించాలన్నారు. ఏ కారణంచేతనైనా పోలియో చుక్కలు వేసుకోని చిన్నారులకు ఈనెల 4,5,6 తేదీల్లో వైద్య ఆరోగ్యశాఆయన కోరారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఖాదర్ వలీ, పిఎంపి అసోసియేషన్, రోటరీ క్లబ్ పలు స్వచ్ఛంద సంస్థలసిబ్బంది ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేయనున్ననట్లుచెప్పారు.ఈఅవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

పటిష్టంగా విద్యా హక్కు చట్టం అమలు- కేజీబీవీ కార్యదర్శి డి మధుసూదన్ రావు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు కేజీబీవీ కార్యదర్శి డి. మధుసూదన్ రావు తెలిపారు. శనివారం ఆయన నగరంలోని డిఇ ఓ కార్యాలయం సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏడాది రాష్ట్రంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో50,000 మంది విద్యార్థులకు విద్యాహక్కు చట్టం ద్వారా అడ్మిషన్స్ కల్పిస్తున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించి అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం అడ్మిషన్లపై ఇప్పటికే జిల్లా విద్యాశాఖ, డిప్యూటీ డిఇఓ, ఎంఈఓ, ప్రధాన ఉపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. మార్చి 5 నుంచి విద్యాహక్కు చట్టానికి సంబంధించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. అందుకు సంబంధించి పత్రాలుతోపాటు ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్ కూడా జతపరచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 1,20,000 వరకు పట్టణ ప్రాంతాల్లో 1,42,000 వరకు ఇన్కమ్ సర్టిఫికేట్ సంబంధిత తాసిల్దారు ధ్రువీకరించబడి సచివాలయాల్లో ద్వారా పొంది ఉండాలన్నారు.ప్రతి ప్రైవేటు పాఠశాలలో 25 శాతం విద్యా హక్కు చట్టం కింద సీట్లు ఇవ్వాలన్నారు. 2022- 23 సంవత్సరం నుంచి ప్రైవేట్ పాఠశాలలో విద్యాహక్కు చట్టం ద్వారా అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఆ ఏడాది 1974 అడ్మిషన్స్ తీసుకోవడం

2

రౌడీయిజం, అరాచక, దౌర్జన్యాలను సహించం : ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రౌడీయిజం, అరాచక, దౌర్జన్యాలను, ఏమాత్రం సహించనని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిస్పష్టం చేశారు. రూరల్ నియోజకవర్గంలోని 23వ డివిజనల్ సంబంధించిన వైఎస్ఆర్సిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఆ డివిజన్ కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు శనివారం సాయంత్రం ఎంపీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి హాజరైన 23వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేనెక్కడున్నా అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షిస్తానని పేర్కొన్నారు. తాను ధర్మాన్ని మాత్రమే పాటిస్తానని, అధర్మానికి తన వద్ద చోటు లేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. తనకు ఇవే చివరి ఎన్నికలని, ఇక ఎన్నికల్లో పోటీ చేయనని మీ అందరి సహాయ సహకారాలతో ఎమ్మెల్యేగా గెలిచి మంచి చేసిన ఎమ్మెల్యేగా స్థిరస్థాయిగా నెల్లూరు రూరల్ ప్రజల గుండెల్లో నిలిచిపోవడమే నా జీవిత లక్ష్యమని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. 50 రోజులు కష్టపడి నా గెలుపు కోసం కృషి చెయ్యండి, ఐదేళ్లపాటు మిమ్మల్ని నా కంటికి రెప్పలా కాపాడుకుంటానని

2

చంద్రబాబును కలిసిన కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కు తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి నియోజకవర్గం అభ్యర్థి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కాకర్ల సురేష్ పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు శనివారం నెల్లూరు విపిఆర్ ఫంక్షన్ హాల్ లో నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతుల చేరిక సందర్భంగా చంద్రబాబు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం లోని 8 మండలముల నుండి తెలుగుదేశం- జనసేన నాయకులు , కార్యకర్తలు అభిమానులు 500 కు పైగా కార్లతో భారీ వాహనాల ర్యాలీగా పాల్గొన్నామన్నారు.

అంతు చిక్కని మహీధరుడి పయనం.?

(మొదటి పేజీ తరువాయి)

దొరకక మహీధర రెడ్డి వర్గీయులతో పాటు నియోజకవర్గ వైసిపి ముఖ్య నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఒకపక్క బుర్ర మధుసూదన్ యాదవ్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ముఖ్య నాయకులను కలుస్తూ నాకు సహకరించాలని ముందుకు సాగుతున్నారు. మరి మహీధర్ రెడ్డి మాట కోసం కొంతమంది వేచి చూస్తుంటే మరికొంత మంది దిగువ స్థాయి నాయకులు మాత్రం బుర్ర మధుసూదన్ యాదవ్ వైపు తిరగటం ప్రారంభించారు. దీంతో కందుకూరులో రాజకీయాలు రసవత్తరంగా మారాయి.

పటిష్టంగా విద్యా హక్కు చట్టం అమలు- కేజీబీవీ కార్యదర్శి డి మధుసూదన్ రావు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందన్నారు. 2023-24 లో 1873 అడ్మిషన్స్ తీసుకోవడం జరిగిందన్నారు. ఈ ఏడాది రాష్ట్రం మొత్తం 50,000 అడ్మిషన్స్ విద్యా హక్కు చట్టం ద్వారా తీసుకుంటున్నట్లు మధుసూదన్ రావు తెలిపారు. అదేవిధంగా 10వ తరగతి పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులతో పాటు వన్స్ ఫెయిల్యూర్ అనే విద్యార్థులతో కలిపి32 వేల 834 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నందున అందుకు సంబంధించి తగు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది అన్నారు. 176 సెంటర్లకు సంబంధించి డిపార్ట్మెంట్ ఆఫీసర్లు చీఫ్ సూపరింటెండెంట్ లకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. 14 సంసాత్మక కేంద్రాలను గుర్తించామని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏపీసీ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

రౌడీయిజం, అరాచక, దౌర్జన్యాలను సహించం : ఎంపీ ఆదాల

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ ప్రజలంతా ఆదాల ప్రభాకర్ రెడ్డి వైపే ఉన్నామని అందుకోసం తామంతా సిద్ధం అని తమ మద్దతును వైఎస్ఆర్పిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తెలియజేశారు. అంతకుముందు ఎంపీఆదాల కార్యాలయంలో క్రైస్తవ సోదరీ సోదరిమణులు నెల్లూరు రూరల్ వైఎస్ఆర్పీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంపీ ఆదరణ ప్రభాకర్ రెడ్డి ఘన విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, క్లస్టర్ -2 అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, పార్టీ నాయకులు లేబురు పరమేశ్వర్ రెడ్డి, 23వ డివిజన్ వైఎస్ఆర్పిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తిరుపతి షర్మిల న్యాయ సాధన సభ విజయవంతం

విశాలాంధ్ర-మదనపల్లి : తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ వేదికగా ఏపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలమ్మ నిర్వహించిన న్యాయ సాధన సభ ఊహించిన దానికంటే ఎక్కువ అన్ని వర్గాల ప్రజలు ఆద రించి విజయవంతం చేయడం జరి గిందని మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. శనివారం మదనపల్లె కాంగ్రెస్ పార్టీ కార్యా లయం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా ద్వారానే ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని, ప్రత్యేక హోదా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 10 సంవత్సరాల క్రితం మాట ఇచ్చి తప్పిన ఎస్వీ యూనివర్సిటీ విషయాన్ని గుర్తు చేస్తూ వై.ఎస్.షర్మిలమ్మ న్యాయ సాధన సభ నిర్వహించడం జరిగిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రత్యేక హోదాకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే మొట్టమొదటి అంశంగా ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తుందని, కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ ప్రత్యేక హోదా పై మొదటి సంతకం చేస్తారని వివరించారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి హోదాను సాధించడంలో విఫలం చెందయన్నారు. మదనపల్లె అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చిత్తశుద్ధితో పని చేస్తుందని వెల్లడించారు.

నోడల్ అధికారులు ఇకపై ఎన్నికల విధులపై దృష్టి పెట్టాలి - కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

నెల్లూరు పార్లమెంటుకు పంపించడం జరుగుతుంది నిజంగా ఈ రోజు నీతి నిజాయితీతో రాజకీయ అజాతశత్రువుగా సంఘంలో ఎన్నో సేవా కార్యక్రమాలు సహాయ కార్యక్రమాలను గ్రామాలలో మంచినీటి వసతిని తన సొంత నిధులతో ఏర్పాటు చేసినటువంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి విజయభాస్కర్ రెడ్డికి ఎక్కడ పొంతన లేని లేదన్నారు. పాత నెల్లూరు జిల్లాలో 10 స్థానాలను గత ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్కు అందించిన ప్రజలు ఈసారి ఆ తప్పు చేయమని తెలుగుదేశానికి అండగా నిలబడతామని చెప్పడానికి ఈ సభే ఒక నిదర్శనమని అన్నారు. ఈ సభకు జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షత వహిస్తూ స్వాగతం పలికారు తెలుగుదేశం పార్టీలో చేరినటువంటి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడిగా తాను జిల్లాకు అవసరమైనటువంటి ఎన్నో నిధులను అందించడమే కాక రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సభలో ప్రస్తావించారని అవి పూర్తిస్థాయిలో అమ్ములు కాక పోయినా కొంతమేరకు జరిగాయి అన్నారు. మరొకసారి నాకు నెల్లూరు నుంచి పార్లమెంటు సభ్యునిగా అవకాశం కల్పించిన కేంద్రం నుండి రావాల్సిన అన్ని రకములైనటువంటి నిధులను తీసుకొని వచ్చి జిల్లా అభివృద్ధికి దోహదపడతానని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు డాక్టర్ పొంగూరి నారాయణ సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఆనం రామనారాయణరెడ్డి తాళ్లపాక రమేష్ రెడ్డి, శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, శాసనసభ్యులు మేక పాటి చంద్రశేఖర్ రెడ్డి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మీ మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, పాశంసునీల్ కుమార్, మాజీ శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర బూదాటి రాధాకృష్ణమూర్తి కురుగొండ్ల రామకృష్ణ పర్సా రత్నం, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శ్రీనివాసులరెడ్డి చంచల్ బాబు యాదవ్ ప్రస్తుత తెలుగుదేశం పార్టీ జిల్లా లో పోటీ చేస్తున్న అభ్యర్థులు కావ్య కృష్ణారెడ్డి కాకర్ల సురేష్, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతన్ రెడ్డి వినోద్ రెడ్డి, తాళ్లపాక అనురాధ చేజర్ల వెంకటేశ్వర్ల రెడ్డి జనసేన పార్టీ నాయకులు మనుక్రాంత్ రెడ్డి, సుజయ్. లతోపాటు తెలుగుదేశం పార్టీకి చెందిన అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు. జిల్లాకు చంద్రబాబు నాయుడు రాకతో ఒక్కసారి నెల్లూరు నగరమంతా పసుపు యమైంది.

జిల్లాస్థాయి నైబర్ వుడ్ యూత్ పార్లమెంట్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ :నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లాస్థాయి నైబర్ వుడ్ యూత్ పార్లమెంట్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వము క్రీడా మంత్రిత్వ శాఖ మరియు యువజన వ్యవహారాల శాఖ నెహ్రూ యువ కేంద్ర సంఘటన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని దేశ మొత్తం మీద అన్ని జిల్లాలలో నిర్వహించబడుతుంది. ఇందులో భాగంగా యువతకు మాక్ పార్లమెంట్ నిర్వహించి వారికి పార్లమెంట్ కార్యక్రమాల మీద అవగాహన కల్పించారు. ఇందులో దాదాపు 800 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విక్రమ సింహపురి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రారెడ్డి గారు ఫీడ్ పబ్లిసిటీ ఆఫీసర్ నాగ సాయి సూరి గారు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటప్పయ్య, డాక్టర్ ఉషారాణి ప్రోగ్రామ్ ఆఫీసర్ సర్వ శిక్ష అభియాన్ పాల్గొన్నారు రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ యువత దేశ రాజకీయాల మీద అవగాహన కలిగి ఉండాలని పార్లమెంట్ వ్యవహారాల మీద కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. యువత దేశ అభివృద్ధికి తోడ్పడాలని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఎదగాలని రేపటి దేశ భవిష్యత్తు యువత మీదే ఆధారపడి ఉందని యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని తెలియజేశారు. నాగ సాయి సూరి మాట్లాడుతూ పార్లమెంట్ వ్యవహారాల గురించి జీరో అవర్ గురించి అధికార పక్షం మరియు ప్రతిపక్షం కీలక పాత్రల గురించి వివరించారు ఈ కార్యక్రమాన్ని నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు వారు నగరంలోని అనిత హాల్ నందు నిర్వహించామని జిల్లా యువజన అధికారి ఏ మహేందర్ రెడ్డి తెలియజేశారు.

ఎన్నికల ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

ఏర్పాటు, సిబ్బంది వసతి సౌకర్యాలు మొదలైన ఏర్పాట్లను పరిశీలించినట్లు ఆయన చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపడుతున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రం తనిఖీ

దుత్తలూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు మొదలైన అన్ని మౌలిక వసతులను సమకూర్చాలన్నారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటిస్తూ పోలింగ్ కేంద్రంలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్, ఉదయగిరి, వింజమూరు, కలిగిరి, దుత్తలూరు తాసిల్దార్లు నెహ్రూ బాబు, కృష్ణారెడ్డి, కిషోర్ బాబు, యశోద, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

సొంతూరుకు వచ్చినట్టుంది - బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర - ఉలవపాడు : వైసీపీ కందుకూరు నియోజకవర్గానికి సమన్వయ కర్తగా బుర్ర మధుసూదన్ యాదవ్‌ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపధ్యంలో నియోజకవర్గ తొలిసామావేశం మండల పరిధిలోని కరేడులో కేశవరపు జాలిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కరేడుకు రావడం సొంతూరు వచ్చినట్లు ఉందని అన్నారు. అదేవిధంగా తనకు ఉలవపాడు మండల పరిధిలోని కరేడు మన్నేటికోటలలో బంధువులు కూడా ఉన్నారని తెలిపారు. నియోజక వర్గంలో బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటానని మీ అందరి వ్యక్తిగా ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ ఖాదర్ బాషా,వైస్ ఎంపీపీ ఫజులు,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు వెలిచర్ల చంద్ర శేఖర్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కాకాణిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం: ఆవుల

విశాలాంధ్ర -మనుబోలు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాకాని అన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కొండూరు ఉప సర్పంచ్ ఆవుల తులసి రామ్ యాదవ్ పేర్కొన్నారు.శుక్రవారం సిద్ధం సభ కార్యక్రమంలో ఆవుల తులసి రామ్ యాదవ్ ఆవుల జగదీష్ యాదవ్, సచివాలయం కన్వీనర్ పాల్గొ నడం జరిగింది,కాకాణి అన్న సర్వేపల్లి నియోజక వర్గం లో అన్ని కులాలు వారికీ అన్ని విధాలుగా తగిన గుర్తింపు ఇచ్చి అందరికీ పదవులు ఇచ్చిన కాకాణి అన్న గారికి 2024 ఎలక్షన్ లో అత్యధిక మెజారిటీలో గెలిపించుకుంటామని తెలియచేస్తూ, మా జట్లకొండూరు పంచాయితీ మెజారిటీలో కచ్చితంగా ఎవరు ఊహించని దానికంటే ముందు వరసలో ఉంటామని దానికి మేము సిద్ధం అని తెలియజేశారు.

పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షలు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలంలోనిప్రభుత్వ జూనియర్ కళా శాలలో శనివారం ఇంటర్మీడియట్ పరీక్షలు రెండవరోజు కట్టుదిట్టంగా నిర్వ హించారు. పరీక్షల ఏర్పాట్లను కావలి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం పరి శీలించారు. శనివారం జరిగిన పరీక్షలకు102 మందికి గాను 101మంది హాజరై నట్లు కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి తెలిపారు. కావలి బోగోలు అల్లూరు మండలాలకు ఒకసర్కిల్ ఇన్స్పెక్టర్‌ను ఏర్పాటు చేశారన్నారు. తనసర్కిల్ పరిధిలో శాంతిభద్రలకు విఘాతం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

విజయ గణపతి మందిరంలో 30వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీ కేంద్రంలోని విజయ గణపతి దేవస్థానంలో 30 వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి మండలం కేంద్రంలోని వ్యాపారస్తులు దేవస్థానం వార్షికోత్సవం పరిష్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

టీడీపీలో చేరిన వేమిరెడ్డికి, నాయకులకు సుస్వాగతం

ఆత్మ అభిమానం గౌరవం లేని చోట మంచి వ్యక్తులు ఉండలేరు

సొంత నిధులతో 125 వాటర్ ప్లాంట్లు నిర్మించిన వేమిరెడ్డి

వేమిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి.

నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు - షేక్. అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :నెల్లూరు లోని విపిఆర్ కన్వెన్షన్ హాల్‌లో మాజీ ముఖ్యమంత్రివర్యులు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు తెలుగు దేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, వెంకటగిరి, రూరల్, ఉదయగిరి, ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు ముందుగా స్వర్గీయ రామారావు విగ్రహానికి టిడిపి నేతలు నివాళు లర్పించారు. అనంతరం వేమిరెడ్డి దంపతులకు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ లకు, వారితో పాటు వచ్చిన నాయకులకు చంద్రబాబు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ కామెంట్స్:-

-నవ్యాంధ్రప్రదేశ్‌కి మరోసారి ముఖ్యమంత్రి కాబోతున్న నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలుకుతున్నాం.

-మంచి మనిషి ప్రజా మనిషి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆయనతోపాటు పార్టీ లో చేరుతున్న నాయకులను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం.

-పంచనా, ఆత్మ అభిమానం, గౌరవంలేని చోట ఎవరూ ఉండలేకపోతున్నారు అందుకే వైసిపి నుంచి పెద్ద ఎత్తున టిడిపిలోకి వలసలు పెరిగాయి.

-తెలుగుదేశం పార్టీ ప్రజలను సురక్షితంగా ఉంచగలిగే, బిడ్డల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇవ్వగల సురక్షితమైన పార్టీ.

-వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంచి వ్యక్తిత్వం కలిగి, పార్టీలకు అతీతంగా ప్రజా సేవ చేసే వ్యక్తి. తన సొంత నిధులతో 125 గ్రామాల్లో 125 వాటర్ ప్లాంట్ లను నిర్మించి నీరు అందించిన దాత.

-పేద ప్రజల కోసం ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో స్కూల్ ను నడుపుతున్న దాతృత్వం కలిగిన ప్రజా వ్యక్తి టీడీపీ లోకి రావడం ఎంతో సంతోషంగా ఉంది.

-అందరం కలిసికట్టుగా పని చేసి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి. 11 నియోజకవర్గాలను అత్యధిక మెజారిటీతో గెలిపించి చూపించాలి.

-గతంలో మోసపోయిన ప్రజలు మరొకసారి మోసపోవటానికి సిద్ధంగా లేరు.

-పేదలకు అన్నం పెట్టిన వ్యక్తి చంద్రబాబు పేదలు నోటిదగ్గర అన్నం తీసేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి.

-ప్రజల చిరకాల ఇంటి నిర్మాణ కోరికను తీర్చిన వ్యక్తి చంద్రబాబు అని, టిడిపి హయాంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇళ్లను జగన్మోహన్ రెడ్డి పేదలకు ఇవ్వలేదు.

-సొంత తల్లి చెల్లిని తరిమేసిన దౌర్భాగ్య వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. సొంత బాబాయి ను చంపిన వ్యక్తిని ప్రోత్సహిస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని వివేక కూతురు తెలిపారు.

-ఆంధ్ర రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి ఇర్రిపేరబుల్ డ్యామేజ్ చేశారు. దీనిని గాడిలో పెట్టగల ఏకైక వ్యక్తి నారా చంద్రబాబునాయుడు.

పశువులను నియంత్రించకపోతే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: నగరవ్యాప్తంగా ప్రధాన రోడ్ల మీద వాహనదారులకు అడ్డం కిగా మారిన పశువులను వాటి యజమానులు స్వయంగా నియంత్రించుకోకపోతే కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరిం చారు. పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా రెండవ రోజు స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి కల్లూరుపల్లి గోశా లకు తరలిస్తున్న పశువుల వాహనాన్ని యజమానులు శనివారం అడ్డుకు న్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ యజమానులతో మాట్లాడుతూ వాహన ప్రమాదాలకు కారణభూతమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. గౌరవ మేయర్, కమిషనర్ ల ఆదేశాల మేరకు పోలీసు యంత్రాంగం సహకారంతో గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని యజమానులకు తెలిపారు. పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని, రోడ్లపై వదిలితే తప్పనిసరిగా వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జంతువైద్యాధికారి డాక్టర్ మదన్మోహన్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బేటీ బచావో.. బేటి పడావోపై కళాజాతా

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని కొండ బిట్రగుంట కపరాళ్ల తిప్ప గ్రామాలలో శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళాజాత కార్యక్రమం నిర్వహించారు ఐసిడిఎస్ సూపర్వైజర్ కోటేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆడపిల్లలకు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలు ఆరోగ్యపరమైన సమస్యలపై దృశ్య రూపంలో ప్రదర్శించారు పై కార్యక్రమంలో శారద చిరంజీవి వరప్రసాద్ ఆయా అంగన్వాడి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆక్రమణ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : గుడ్లూరు మండలంలో పలువురు ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని, ఏపీ హేతువాద సంఘం రాష్ట్ర అధ్య క్షులు ఎన్.వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు రాచపాలెం రఘులు కోరారు. స్థానిక కలెక్టరేట్ సమీపంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆక్రమణదారులు అడవి భూమిని ఆక్రమించుకొని పలు నిర్మాణాలు ఏర్పాటు చేసారని ఆరోపిం చారు. పలుమార్లు తాము గతంలో ఈ భూమిని ఆక్రమణ చెర నుంచి విడిపించి చర్యలు తీసుకోవాలని, న్యాయ పోరాటం చేశామని తెలిపారు. అయినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం అంతరమేమిటని ప్రశ్నించారు. తక్షణమే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

పోలీస్ అధికారులా లేక వైసిపి ప్రతినిధులా ?

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం

పోలీస్ అధికారులపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం..

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందు కూరు నియోజకవర్గం సమన్వయ కర్త బుర్రా మధుసూదన్ యాదవ్ ను పోలీస్ అధికారులు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కలవడాన్ని అభ్యంతరం వ్యక్తంచేస్తున్నట్లు కందు కూరు నియోజకవర్గం మాజీ ఎమ్మె ల్యే డాక్టర్ దివి శివరాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరు నియోజకవర్గానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతినిధి మాత్రమేనని కందుకూరులో బుర్రాకు ఏమి అధికారం ఉందని పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారో కందుకూరు నియోజకవర్గం ప్రజలకు సమాధానం చెప్పాలని శివరాం డిమాండ్ చేశారు. కందుకూరు నియోజకవర్గంలోని పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు శివరాం మీడియాకు తెలియజేశారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని వేగవంతం చేయండి

- కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశం

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని 15/1 అరుణమ్మ వీధి, 15/2 బాలాజీ నగర్ -4, 15/3 మేఘనా వీధి, 16/1 ఆదిత్య నగర్ వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం తనిఖీ చేశారు. నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తిపన్ను, ఖాళీ స్థలం పన్ను, కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేసి అపరాధ రుసుము లేకుండా చెల్లించేలా పన్ను బకాయి దారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆయుష్ మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డులను అర్హులందరికీ పంపిణీ చేయాలని కమిషనర్ సూచించారు. అనంతరం సచివాలయాలలోని ఇన్స్పెక్షన్ రిజిస్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. సచివాలయాల్లో పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు.

9వ వార్డులో ఇంటూరి సతీమణి ప్రచారం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య వరుసగా మూడో రోజు కందుకూరు పట్టణంలోని 9వ వార్డు ప్రకాశం రెవిన్యూ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చిన్నా పెద్దా అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ... ఈ ప్రభుత్వంలో వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. పేద, మధ్యతరగతి మహిళలతో తోబుట్టువుల కలిసిపోయి, తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే రాబోయే తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంచారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా సంక్షేమాన్ని పూర్తిగా మరిచిపోయారని, సంపూర్ణ మద్యపాన నిషేధం హామీతో ఓట్లు వేయించుకుని, ఎన్నికలయ్యాక సంపాదనే లక్ష్యంగా పిచ్చి బ్రాండ్లతో తాళిబొట్లు తెంచుతున్నాడని విమర్శించారు. తమకు జరుగుతున్న అన్యాయంపై ప్రతి మహిళ తోటి వారితో చర్చించి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసేలా చూడాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, వార్డు మహిళా నాయకులు చెన్నారెడ్డి నరసమ్మ దూపివల్లి అఖిల, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, అత్తోట మాల్యాద్రి, దామా కోటేశ్వరరావు, ఆలా ప్రసాద్ కంచర్ల గోపి, గోచిపాతల కొండయ్య మరియు పట్టణ కమిటీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

నేడు పోలియో చుక్కల కార్యక్రమం

విశాలాంధ్ర-లింగసముద్రం : ఈనెల 3 లింగసముద్రం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగు పల్స్ పోలియో కార్యక్రమంలో మొత్తం 3014 మంది ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు అందించబడతాయి అని మండల వైద్యాధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో 3 రూట్ ల ద్వారా,31 స్టేషనరీ బూత్ ల ద్వారా ,1 ట్రాన్సిట్,1 మొబైల్ బూత్ ద్వారా 3014 మంది పిల్లలకు, మొబైల్ బూత్ ద్వారా హైరిస్క్ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయనున్నారుఈ కార్యక్రమములో 12 మంది %ఎశ్రీప్రజుం%,12 మంది %గాచీవీ%లు,29 మంది ఆశా కార్యకర్తలు,45 అంగన్వాడీ కార్యకర్తలు,5 గురు పర్యవేక్షకులు పాల్గొంటున్నారు .

స్మశానం దొరువు పూడ్చి లేఅవుట్ వేయడమా.. సిపిఐ

విశాలాంధ్ర-ముత్తుకూరు :స్మశానం దొరువు పూజ చేసి పెట్టుబడిదారులు లేఅవుట్ వేసిన సంఘటన మండలంలోని పంటపాలెం పంచాయతీ కేంద్రంలో జరిగిందని సిపిఐ మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు తెలిపారు. శనివారం డిప్యూటీ తాసిల్దార్ వినతిపత్రం ఈమేరకు ఇచ్చామని ఆయన తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పరిశ్రమలు రావడంతో భూముల విలువ బాగా పెరిగింది అన్నారు. దాంతో కొందరు పెట్టుబడిదారులు స్థానిక అధికార పార్టీ నాయకుల, అధికారుల సహకారంతో ఆ భూమిని చేజిక్కించుకొని దొ రువును పూర్తిగా పూడ్చి వేసి లేఔట్ వేశారన్నారు. ఈ విషయమై తాము గత రెండు నెలలుగా తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ అర్జీలు ఇస్తున్న నేటికీ దానిని సర్వే చేసి న దాఖలాలు లేవు అన్నారు . బ్రిటిష్ కాలం నాటి డైగ్ లా ట్ లో 45 సెంట్లు దొ రువు ఉన్నట్టు రికార్డుల్లో ఉందని, గతంలో ఆ గురువులు తాము స్మశానంలో మృతదేహాలను పూడ్చిన తర్వాత స్నానం చేసేవారిమ నీ అయితే దానిని పెట్టుబడిదారులు పూడ్చి వేసి లేఔట్ వేశారన్నారు. తక్షణం దానిని సర్వే చేసి యధావిధిగా దొరువు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. అలాగే తక్షణం అధికారులు స్పందించి దాని పూర్తిస్థాయి సర్వే రిపోర్టును ఇవ్వాలని

కోరారు. ఈ కార్యక్రమంలో పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య, కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి అంకయ్య, పంటపాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

పెంచలకోన క్షేత్రంలో పెనుశిలలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణమహోత్స వం,ఊంజల సేవ

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో శనివారం సందర్భంగా ఉదయం గం.4అభిషేకం, గం.10.30కి కళ్యాణోత్సవం, జరుగుతాయి. సాయంత్రం గం.5.30.లకు చెంచులక్ష్మీ ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్యా నడుమ సహస్ర దీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వ హించడమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్య క్రమాలు ఉప కమిషనర్, కార్యనిర్వాహణాధికారి కె.వి. సాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి రూ.9.29.220

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: మండలంలోని అయ్యవారిపల్లె పంచాయతీలో మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ ఆదాయం రూ.9.29.220 లభించినట్లు ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం రూ 7150 కుంకు మార్చన రూ 26.680, వివాహములు రూ 9000, తలనీలా లు రూ 29.700, వాహన పూజలు రూ 3020, ప్రత్యేక దర్శనం రూ 2.04.200, స్థల పురాణం రూ 1080, రూమ్ అద్దెలు రూ 33.960, కవర్లు రూ 5550, లడ్డు ప్రసాదము రూ 2.03.010, అన్నదానము రూ 3.56.820 విరాళంలో రూ.49050, స్వామికి మొత్తం రూ9.29.220, ఆదాయం వచ్చినట్లు శ్రీ మాల్యాద్రి మాలకొండ లక్ష్మి నరసింహస్వామి డిప్యూటీ కమిషనర్ కేబి శ్రీనివాసరావు తెలియజేశారు.

క్రైస్తవులపై దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : దేశ వ్యాప్తంగా పలుచోట్ల క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బహుజన సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ సమీపంలోని ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బివి.శేషయ్య మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా జన్వాడ గ్రామంలో ఇటీవల కొన్ని రోజుల క్రితం క్రైస్తవులపై పలువురు దాడి చేశారని ఆరోపించారు. ఆ దాడిలో పలువురు తీవ్ర గాయాలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొందరు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని ఆరోపించారుఆరోపించారు. అలాగే దేశంలోని పలు రాష్ట్రాలలో క్రైస్తవుల పై దాడులు పెరుగుతున్నాయని వీటన్నిటిని తాము ఖండిస్తున్నామని తెలిపారు. ఈ దాడులను అరికట్టేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కే.రఘు, పి.వెంకయ్య తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : నెల్లూరులో వైసీపీ నుండి టిడిపిలో చేరికల సందర్భంగా శనివారం నెల్లూరుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి టిడిపి కందుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పలు రాజకీయ అంశాలపై చర్చించారు.

జగన్మోహన్ రెడ్డి ఇళ్ళ పేరుతో పేదలు అప్పులు పాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : చంద్రబాబు రెండు సెంట్ల భూమి ఇస్తే, జగన్ మోహన్ రెడ్డి దాన్ని సెంట్ కు కుదించారు.ఓటీఎస్ పేరుతో టీడీపీ హయాంలో ఉచితంగా ఇచ్చిన ఇళ్లకు వైసీపీ వారు 30 నుంచి 50 వేలు వసూలు చేశారు. పేదలకు ఇచ్చే భూముల్లో వైసీపీ ఎమ్మెల్యేలు మంత్రులు 7వేల కోట్లకు పైగా కుంభకోణంచేశారుఅనిటిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ అన్నారు నెల్లూరు నగరం 52వ డివిజన్లోని చిత్రకూటం వీధిలో అజీజ్ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి నారాయణ సుతత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఏడాదికి ఐదు లక్షల చొప్పున మొత్తం పాతిక లక్షల ఇల్లు నిర్మించి ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చి జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని, ఉచితంగా ఇవ్వకపోగా గృహ నిర్మాణం పేరుతో పేదలని అప్పులు పాలు చేశారని ఎద్దేవా చేశారు. ఓటీఎస్ పేరుతో ఎన్టీఆర్ చంద్రబాబు ఉచితంగా ఇచ్చిన ఇళ్లకు బలవంతంగా 10 వేల నుండి 30 వేలువసూలు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు రెండు సెంట్లు ఇస్తే దాన్ని సెంటుకు కుదించి, ఊరికి దూరంగా నివాస యోగ్యం కానీ పట్టా ఇచ్చారని వైసీపీ ఎమ్మెల్యేలు మంత్రులు ఆ భూముల్లో ఏడు

వేల కోట్లకు పైగా కుంభకోణం చేశారని అన్నారు. టిడిపిప్రభుత్వంలోనివాసయోగ్యమైన దృఢమైన గేటెడ్ కమ్యూనిటీ లాంటి ఇళ్ళను నిర్మిస్తే వైసిపి ప్రభుత్వం అగ్గిపెట్టె ఇలాంటి నిర్మాణం చేపట్టారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. టిడిపి ఐదేళ్ల పాలనలో దాదాపు 14 లక్షల గృహాలు నిర్మించి ఇచ్చామని గ్రామీణ ప్రాంతాల్లో 8 లక్షల ఇళ్లు పట్టణ ప్రాంతాల్లో 3 లక్షల ఇళ్లు గతంలో నిర్మాణం ఆగిపోయిన 3 లక్షల ఇళ్లను నిర్మించామని తెలిపారు. టిడిపి ప్రభుత్వం రాగానే పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఇక్బాల్, వెంకయ్య యాదవ్, పాషా మొహిదీన్, పిగిలం సుధీర్, సుబ్బారెడ్డి, నూర్జహాన్, బుష్రా తదితరులు పాల్గొన్నారు.